ప్రజాశక్తి

గురువారం 6 ఏప్రిల్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





ర్యాలీలో ఎన్‌టిఆర్ జిల్లా నేతలు



'చలో ఢిల్లీ'లో కదంతొక్కిన ఎన్‌టిఆర్, కృష్ణా నేతలు

న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం జరిగిన 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పెద్దఎత్తున కార్మికులు, కర్షకులు పాల్గొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సిఐటియు, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతలు, కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు. ఢిల్లీ వీధుల్లో కదం తొక్కారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఢిల్లీలోని ఆకాశరోడ్డు నుంచి రామ్ లీలా మైదానం వరకు ర్యాలీ జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం డౌన్‌డౌన్, ప్రజా సంఘాల ఐక్యత వర్ధిల్లాలి, ప్రజావ్యతిరేక విధానాలు నిరసించాలి, బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలు నశించాలని ముక్తకంఠంతో నినందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరావు, నాయకులు ఎం.వి.సుధాకర్, ఎన్‌సిహెచ్.సుప్రజ, ఎ.కమల, గజలక్ష్మి, రజిని కుమార్, కె.గోపాల్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పి.నరసింహారావు, సిఐటియు, కౌలు రైతు సంఘం నాయకులు సందెపోగు లింగయ్య, సుబ్బారావు, కర్రి వెంకటేశ్వరరావు, సిఐటియు కృష్ణాజిల్లా చల్లపల్లి మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, కౌలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండారు కోటేశ్వరరావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఆకుల వెంకటనారాయణ, వి.హరినారాయణరాజు, వి.రవిశేఖర్, ఎం.శ్రీనివాసరావు, అరిగెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ర్యాలీలో కృష్ణాజిల్లా నేతలు



ర్యాలీలో ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతలు

ఆర్‌టిసిపై 'టోల్' బాదుడు

- బందరు డిపోపైనే రోజుకు రూ.25 వేల భారం
- టోల్ ఛార్జీల పెరుగుదలతో రవాణా వాహనాలపై భారం
- భవిష్యత్‌లో ప్రయాణీకులపై ఛార్జీల మోత !
- ప్రైవేటు వాహనదారుల్లోనూ ఆందోళన

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వాహనదారులపై విపరీతంగా భారాలు మోపుతోంది. పెట్రోలు, డీజిల్, సిఎన్‌జి ధరలను భారీగా పెంచింది. ఇప్పుడు తాజాగా జాతీయ రహదారులపై ఇబ్బడిముబ్బడిగా టోల్‌గేట్లు ఏర్పాటు చేయడంతోపాటు వాటి ఛార్జీలను ఏటా పెంచుకుంటూ పోతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుండి చార్జీల పెంపుతో వాహనదారులపై అధిక భారం పడింది. నాలుగు చక్రాల వాహనదారులతోపాటు ప్రజారవాణాలో కీలకమైన ఆర్టీసీకి ఇది తీవ్ర భారంగా మారుతోంది. ఈ భారం మొత్తం భవిష్యత్‌లో ప్రయాణీకులపై పడనుంది. ఛార్జీలు పెరగడంతో పలు ప్రయివేటు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారి 65పై మచిలీపట్నం–విజయవాడ రూట్లో కంకిపాడు మండలం దావులూరు వద్ద, జాతీయ రహదారి 216పై మచిలీపట్నం–బంటుమిల్లి, భీమవరం రూటులో ఆర్తమూరు వద్ద రెండు టోల్ ప్లాజాలను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ ఒకటోతేదీ నుంచి ఈ రెండు రూట్లలోనూ టోల్ ఛార్జీలను కేంద్రం పెంచింది. ఆర్టీసీ వాహనం దావులూరు వద్ద గతంలో రూ.605 టోల్ ఛార్జీ చెల్లించగా, తాజాగా ఆ మొత్తం రూ.635కు, బంటుమిల్లి వెళ్లే రూట్లో రూ.225 నుంచి రూ. 235కు పెరిగింది. విజయవాడ రూటులో 23, బంటుమిల్లి రూటులో రూ.9 సర్వీసులకు సంబంధించి రోజుకు రూ.1.05 లక్షల చొప్పున టోల్ భారం ఆర్టీసీపై పడుతోంది. తాజా ఛార్జీల పెంపుతో రూ.1. 30 లక్షలకు చేరింది. ఈ రెండు టోల్ ప్లాజాల వద్ద ఆర్టీసీ గతంలో పోల్చితే రోజుకు రూ.25 వేలు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. గతంలో టోల్



ప్లాజాలు ఏర్పాటు చేసిన సందర్భంలోనే ఆయా రూట్లలో ఒక్కో టిక్కెట్‌పై రూ.10 చొప్పున ఆర్టీసీ ఛార్జీలను పెంచింది. తాజా టోల్ పెంపుతో భవిష్యత్‌లో ఆ భారం ప్రయాణీకులపై పడే అవకాశం ఉంది.

ప్రయివేటు వాహనాలపైన బాదుడే

పొట్టిపాడు వద్ద కారు, టాటా ఎస్ వంటి నాలుగు చక్రాల వాహనానికి ఒకవైపు ప్రయాణానికి రూ.45 నుంచి రూ.65కు టోల్ ఛార్జీ పెరిగింది. దావులూరు వద్ద రూ.169కు చేరింది. గతంలో లైట్, కమర్షియల్, హెవీ గూడ్స్ వెహికల్ మూడు శ్లాబులుగా టోల్ ఛార్జీలను వాహనదారుల నుంచి వసూలు చేశారు. అయితే ఈ శ్లాబుల్లో మార్పులు చేసి భారం పెంచారని లారీ ఓనర్లు వాపోతున్నారు. నాలుగు వరుసల జాతీయ రహదారిపై ఆరు టైర్ల లారీకి కిలోమీటరుకు రూ.1.40 నుంచి రూ.3కు టోల్ ఛార్జీ పెరిగింది. 18 టైర్ల వాహనానికి కిలో మీటరుకు 4 రూపాయలు, 18 టైర్ల వాహనానికి రూ.6కు పెంచారు. పెట్రోలు, డీజిల్ భారాలతో పాటుగా టోల్ ఛార్జీలు పెంచడంతో రవాణా వాహనాల కిరాయిలు పెరిగి నిత్యావసర ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఉంది. టోల్ బాదుడు, ఆయిల్ ధరలు పెంపుతో కిరాయిలు గిట్టుబాటు కావడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త కీర్తిశేషులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతిని పురస్కరించుకుని విజయవాడ రామవరప్పాడు రింగ్ సెంటర్ వద్ద బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణువర్ధన్, సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి, కమీషనర్ కె. హర్షవర్ధన్ తదితరులు ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కాలే పుల్లారావు, ఏపి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, టిడ్కో నోడల్ ఆఫీసర్ కె.విజయకుమార్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, జడ్పిటీసి సభ్యులు సువర్ణరాజు, ఎంపిపి చెన్ను ప్రసన్న కుమారి, ఎంపిటిసి డి.రత్నం, గ్రామ సర్పంచ్ వి.శ్రీదేవి, సంఘీక సంక్షేమ శాఖ పర్యవేక్షకులు నాంచారయ్య, సహాయ సంక్షేమ అధికారి యు.వి కోటేశ్వరరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు యం చంద్రమోహన్, సయ్యద్ కీర్మాని, పి.ఆదిలక్ష్మి, సరోజ గ్రేస్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్ఎలు వెలంపల్లి, విష్ణు, మేయర్ భాగ్యలక్ష్మి

మహనీయుల ఆశయాలను నెరవేర్చాలి

సిపిఎం, కెవిపిఎస్ నేతలు బాబూరావు, క్రాంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బలహీన వర్గాలను అణిచివేస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడటమే బాబూ జగ్జీవన్ రామ్‌కు అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. మహానేతల ఎత్తైన విగ్రహాలు ఓవైపు, వారి ఆశయాలను పాలకులు అథ:పాతాళానికి నెట్టేస్తున్న తీరు మరోవైపు ఉన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. విజయవాడ శిఖామణి సెంటర్లో బుధవారం జరిగిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్.బాబూరావుతోపాటు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జి.క్రాంతి తదితరులు పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, క్రాంతి మాట్లాడుతూ ఎత్తైన విగ్రహాలు పెట్టి సరిపెట్టడంకాదని, వారి ఆశయాలను నిలబెట్టాలని అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ కుల వివక్షకు, మూఢనమ్మకాలకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు సమాధి కడుతోందన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాల ముసుగులో బలహీన వర్గాల మౌలిక అభివద్ధిని విస్మరిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గురుమూర్తి, శ్యాంబాబు, గంగాధర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం, కెవిపిఎస్ నేతలు బాబూరావు, క్రాంతి

పెండింగ్ పన్నుల వసూళ్లలో

విఎంసి ముందడుగు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

పన్నుల భారాలపై తొలి నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నా పెండింగ్‌లోని పన్నుల వసూలు మాత్రం విఎంసి అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి విఎంసి పన్నుల వసూలు చేపట్టినట్లు చర్చించుకుంటున్నారు. కేవలం ఒక రోజులో రికార్డు స్థాయిలో పన్నులు రాబట్టడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. 2022–23 ఆర్థిక సంవత్సరానికి ఆఖరు రోజైన మార్చి 31న దాదాపు రూ. 10.50 కోట్ల వరకు ఒక రోజులో పన్నుల రాబడిని వసూలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. పెండింగ్‌లో పేర్కొని పోయిన పన్నులను రాబట్టడంపై విఎంసి తొలి నుంచి ప్రత్యేక దృష్టి సారించింది. కోవిడ్ –19 కారణంగా పన్నులు రాబట్టలేక పోయారని అధికారులు చర్చించుకుంటున్నారు. 2021–22 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 93 కోట్లు మాత్రమే వసూలు చేసిన అధికారులు ఈ సారి మాత్రం అధిక మొత్తంలో రాబట్టాలని నిర్ణయించారు. దీని కోసం వార్డు సచివాలయాల సిబ్బందిని ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. వార్డు రెవిన్యూ కార్యదర్శులు పెండింగ్‌లో ఉన్న పన్నులపై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని భావించారు. ఈ నేపథ్యంలో వార్డు రెవెన్యూ కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. దీంతో రాబట్టాల్సిన

(మిగతా 6లో)

రంజాన్ వేళలు

వారం		వేళలు
గురువారం	ఇఫ్తార్	6.40
శుక్రవారం	సహరి	4.48





నున్న పేరంటాలమ్మకు పట్టువస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ నున్నలో వేంచేసి ఉన్న శ్రీ పేరంటాలమ్మ తిరునాళ్ల సందర్భంగా అమ్మ వార్ల కు బుధవారం రాష్ట్ర వైస్సార్సీపీ నాయకులు డాక్టర్. దుట్టా రామచంద్రరరావు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మ వర్లకు మొక్కుబడులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా గుడి వద్ద ఏర్పాటు చేసిన అంకమ్మ తల్లి పురమును సందర్శించారు. గుడి వద్ద ఏర్పాటు చేసిన అంకమ్మ తల్లిపురం ను సందర్శించారు.ఈ కార్యక్రమం లో నున్న పాల కేంద్రం అధ్యక్షులు బొంతు శ్రీనివాసరెడ్డి, భూముల బాలశేఖర్ రెడ్డి, యర్ల్యారెడ్డి కోటిరెడ్డి,ఉయ్యూరు రాజశేఖర్, శ్రీనునాయక్,గంపా శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ మండలంలోని అంబారుపేట శ్రీ సత్యమ్మ అమ్మవారి జాతర మహో త్సవం సందర్భంగా సిఐ సతీష్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని సత్యమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేశారు. తమ ఇంటి దైవమైన శ్రీ సత్యమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం తమ అదృష్టమని సీఐ సతీష్ అన్నారు. ఆలయ ఈవో నాగరాజు ఆలయ చైర్మన్ ఆ లోకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఐ సతీష్ కుటుంబ సభ్యులకు పూర్ణకుంభ ముతో అర్చకులు స్వాగతం పలికారు. సతీష్ కు ఆయన ధర్మపత్ని కుమార్తెకు వేద పండితులు ఆశీర్వాదాలు ఇచ్చి తీర్థప్రసా దాలు అందజేశారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాలో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ పురోభివద్ధికి కషిచేసిన కుటుంబానికి ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను అండగా నిలిచారు. మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన ఇడుపులపాటి సంతోష్ కుమార్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాలో ఎంతో చురుగ్గా పనిచేస్తూ ఉండేవాడు. అనుకోని విధంగా ప్రమాదవశాత్తు ఇటీవల కాలంలో మరణించాడు. దీంతో వారి కుటుంబసభ్యులు తీవ్రమైన మనోవేదనకు గురవడంతో స్పందించిన ఉదయభాను వారి స్వగహానికి వెళ్లి వారిని పరామర్శించారు. వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని అప్పటికే నర్సింగ్ ట్రైనింగ్ పూర్తి చేసిన సంతోష్ కుమార్ భార్య ప్రసన్న కుమారికి బుధవారం విజయవాడలోని ప్రభుత్వ హాస్పటల్‌లో నర్సింగ్ జాబ్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మహంకాళి సిద్ధాంతి వృద్ధాశ్రమ ట్రస్ట్ నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని కే అగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన మహంకాళి వెంకటేశ్వర్లు (సిద్ధాంతి), ఈశ్వరమ్మ వృద్ధాశ్రమ ట్రస్ట్ కు నూతన నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య గౌరవాధ్యక్షులుగా, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు అధ్యక్షులుగా, జేఆర్సి విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ పెనుగొండ వెంకట్ రాజీవ్ ఉపాధ్య క్షులుగా, మహంకాళి రామలింగేశ్వర రావు, వీరవల్లి కిరణ్ కుమార్, పసుమర్తి తాండవ కష్ణ, పబ్బతి సత్యనారాయణ , మహంకాళి అక్షర కష్ణ లు కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా, అత్తులూరి వెంకటే శ్వర్లు, రాయపూడి కుమార్, మద్దుల జయప్రకాష్, స్వామి బుధజనపాల్, కోట పురుషోత్తం,కూకుట్ల శివశేషగిరి రావు, డోగుపర్తి వెంకటేశ్వరరావు శ్రీరాం వెంకటేశ్వర జయరామ్ లు కార్యవర్గ సభ్యులుగా కొత్త నిర్వహణ కమిటీ ఏర్పాటు అయింది. త్వరలో వద్ధాశ్రమాన్ని పునః ప్రారంభిస్తామని, వద్ధులతోపాటు అనాథలకు ఆశ్రయం కల్పించి ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తామని ట్రస్ట్ ప్రతినిధి మహంకాళి రామలింగే శ్వర రావు తెలిపారు. త్వరలోనే వద్ధాశ్రమం ప్రారంభోత్సవ తేదీని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. కేక్‌లు కట్ చేసి ఆయన చేసిన కొనియాడారు.

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : 64వ డివిజన్‌లో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిస్. ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. నటరాజ్. పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల్లో ఉన్న బలహీన వ్యక్తులు బాగా చదివి రాణించడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి బాబు జగజీవన్ రావు ఎంతో కషి చేశారు. జగజీవన్ రావ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ఐక్యమత్యంతో సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జీ అరుణ. సెంటర్ సిటీ నాయకులు కే సతీష్. వెంకట్ రెడ్డి.వి మహేష్ జి రాంబాబు స్థానిక పెద్దలు సామ్ రెడ్డి దాసు రంగారావు జ్యోజిబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -తిరువూరు :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగింది. తిరువూరు మధిర రోడ్డు లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మేకల నాగేంద్రప్రసాద్, ఎం.ప్రభాకరరావు, ఆకుల రవి, ఎస్వీ.భద్రం, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పిఎస్ నాయకు లు ఎం.గోపాల్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు స్వామిదాస్, దేవదత్తు, ఎంఆర్పిస్ నాయకులు గోపాల్, నగర పంచాయతీ చైర్ పర్స న్ గత్తం కస్తూరిబాయి జగ్జీవన్ రామ్ కి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:: తూర్పు దళితవాడలో జగ్జీవన్‌రాం విగ్రహానికి సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, సీనియర్ నేత వేల్పుల రవికుమార్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, జెడ్పీటీసీ నాగమణి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ అధ్వర్యంలో మహిళా సమాఖ్య కార్యాలయం నందు, తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి ఎంపీడీవో ప్రసాదరావు లు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **విజయవాడ :** పోరంకిలోని బాబూజగ్జీవన్ రావ్ నగర్ (బిజేఆర్ నగర్) కమ్యూనిటీ హాల్ దగ్గర జరిగిన కార్యక్రమంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ చ్కైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్, రాజారావు, విజయ్, కష్ణప్రసాద్, చిన్నారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పొలిమెట్ల శరత్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంల ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 42 డివిజన్ కార్పొరేటర్ పగిడపాటి చైతన్య రెడ్డి, వైసీపీ నాయకులు మైలవరపు దుర్గారావు ,ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. 46వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాయన నరేంద్ర, వెన్నం రజినీ పాల్గొన్నారు. అలాగే టిడిపి ఆధ్వర్యంలో నాయకులు బుద్దా వెంకన్న కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం మైనార్టీ బీసీ నాయకులు నాగులు మీరా , యువనాయకులు కాంట్రేకుల రవీంద్ర పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, బంగారు నూకరాజు, సోనీ గోవింద, కొరగంజి వెంకటరమణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** మక్కపేట గ్రామంలో స్థానిక ఎమ్మార్పిఎస్ నాయకులతో కలిసి బాబూ జగజీవన్ రామ్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్ పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. కుక్కల సుదర్శన్, కుక్కల సురేష్, యేసుపోగు రవి, మార్కపుడి బాబురావు, కుక్కల చిన్ని, పేరం సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** జగ్జీవన్‌రామ్ ఒక రాజకీయ నిర్ణయాత్మకశక్తి గా ఎదిగారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ బి కాలనీలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టిడిపి కౌన్సిలర్లు, స్థానిక పార్టీ నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో ఇబ్రహీంపట్నం మండల యమ్ఎస్పీ నాయకులు మొండితోక విజయ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా యమ్ఎస్పీ పార్టీ కన్వీనర్ కోట దానియేలు మాదిగ, కొండపల్లి మున్సిపాలిటీ 14 వ.డివిజన్ కౌన్సిలర్ నల్లమోతు లక్ష్మీ, 22 వ. డివిజన్ కౌన్సిలర్ వల్లూరి జమాయి దేవ కుమారి(అమ్మాజీ), 24 వ. డివిజన్ కౌన్సిలర్ పులి శాంత కుమారి, వైసిపి పార్టీ నాయకులు నల్లమోతు రవిబాబు మాదిగ. విటిపియస్ జిల్లా అధ్యక్షులు షేక్ నూర్ భాషా, మైలవరం నియోజకవర్గ యమ్ఎస్పీ పార్టీ కో కన్వీనర్ కటారపు మనోహర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మైలవరం :** మైలవరంలో జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక శాసన సభ్యుడు వసంతం కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, సర్పంచ్ మంజు భార్గవి, తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.అలాగే టిడిపి కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ సౌమ్య , టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** స్థానిక బస్టాండ్ సమీపంలో గల బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదని అన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల వెంకట చలం, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్లు నంబూరి రవి పాల్గొన్నారు.అలాగే టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్, కొఠారి సత్యనారాయణ ప్రసాద్, ఆచంట సునీత, మేక వెంకటేశ్వర్లు, కట్ట వెంకట నరసింహారావు, మైనేని రాధాకష్ణ, నకిరకంటి వెంకట్, మాడుగుల సురేష్, పాల్గొన్నారు.అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైం స్టోన్ మైన్స్ టౌన్షిప్ నందు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, అసోసియేషన్ సెక్రటరీ డి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, సర్వే శ్వరరావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి డి కమలేశ్, డప్పు కళాకారుల సంఘం గ్రామ నాయకులు చిట్టిబాబు, ప్రభాకర్ రావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



సింగ్‌నగర్‌లో...



తిరువూరులో...



వన్‌టౌన్‌లో...

నేటి నుండి 'మన జనసేన ప్రభుత్వం'


ప్రజాశక్తి - వన్‌టౌన్ : "ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతిన వెంకట మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం 'ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం" కార్యక్రమ బ్రోచర్‌ను పోతిన వెంకట మహేస్ బుధవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా విడుదల చేయించారు. ఈ సందర్భంగా 6వ తేదీ గురువారం నుంచి విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. మొదటగా ఈనెల 6వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 6వ తేదీ ఉదయం 7:30 కు 34వ డివిజన్ ఎర్రకట్ట డౌన్, లోకో షెడ్ రోడ్, ఖుదుస్ నగర్ వద్ద ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని మహేష్ కోరారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నాదెండ్ల మనోహర్

మైలవరంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-మైలవరం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు అయిన బుధవారం కూడా మైలవరం సచివాలయం 4 పరిధిలో కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు వసంత కష్ణ ప్రసాద్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి వివరించారు. సర్పంచి మంజు భార్గవి, ఎంపీపీ ప్రసన్న రాణి, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్య నారాయణ రెడ్డి, జడ్పిటిసి తిరుపతిరావు, వార్డ్ మెంబర్ చిట్టిబాబు పాల్గొన్నారు.



బ్రోచర్ అందిస్తున్న ఎంఎల్‌ఎ వసంత

ఘనంగా అన్నా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ : కేశినేని భవన్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట నారాయణ ప్రసాద్ (అన్నా) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, దాసరి ఏసుప్రభు, పొన్నం రవికుమార్, షేక్ హజరత్, కొంగర శ్రీకాంత్, పూజల వెంకయ్య తదితరులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు.

బుద్ధవరం పిఎసిఎస్‌కు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బుద్ధవరం ఆదర్శ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2022-23 సంవత్సరానికి నూరు శాతం రైతుల నుండి రుణాలు వసూలు చేయడం ద్వారా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి ఉత్తమ అవార్డు పొందినట్లు సంఘ అధ్యక్షులు నక్కా కృష్ణయ్య బుధవారం తెలిపారు. సంఘం జిల్లా ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు చెప్పారు. బుద్ధవరం సొసైటీ పరిధిలో 214 మంది రైతులకు రూ.2.49 కోట్లు రుణాలుగా ఇచ్చి ఫిబ్రవరి 25 నాటికి పూర్తిస్థాయిలో వసూలు చేసినట్లు చెప్పారు. సొసైటీ నుండి రుణాలు ఇవ్వడం ద్వారా రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, రైతులు కూడా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభ్యున్నతికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని, ఈ అవార్డు వారికే అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సొసైటీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి వల్లభనేని శ్రీనివాసరావు, సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల జిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయిలో అవార్డు పొందిన కృష్ణయ్యకు, సొసైటీ సిబ్బందికి బుద్ధవరం పంచాయతీ సర్పంచ్ బడుగు బాలమ్మ, దావాజీగూడెం వైసిపి నాయకులు గొంది పరంధామయ్య, ఎంఎస్ చౌదరి, గోపవరపు గూడెం సర్పంచ్ నల్లూరి వెంకటేశ్వరరావు, కాపు ఐక్య సమ్మేళనం నాయకులు గోపిశెట్టి వీరాస్వామి, యర్రంశెట్టి రామాంజనేయులు అభినందనలు తెలిపారు.





సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి. గోపాలకృష్ణారావు దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన న్యాయమూర్తికి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా దేవస్థానానికి వచ్చిన న్యాయమూర్తి ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తి దంపతులను ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ప్రసాదాలు, శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేసి, ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎక్సైజ్ కోర్టు జడ్జి డి మేరీ, తాసిల్దార్ కూరపాటి నవీన్ కుమార్, ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, సిహెచ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్, షోకాజ్ నోటీసులకు నిరసిస్తూ ఉపాధ్యాయులు అందరూ గురువారం విధులకు నల్ల బ్యాడ్జీలతో హాజరై నిరసన తెలపాలని యు.టి.ఎఫ్. కృష్ణాజిల్లా శాఖ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా యు టి ఎఫ్ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.లెనిన్ బాబు, బి.కనకరావులు మాట్లాడుతూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ సందర్శనల పర్యవసానంగా అంతకు పూర్వం కృష్ణాజిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులను అక్రమంగా సస్పెన్షన్ చేసి షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు. విపరీతమైన బోధనేతర పనులు మరియు పని వత్తిడి కారణంగా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించలేక ఉపాధ్యాయులు తీవ్ర వత్తిడి మరియు మానసిక ఆందోళనలకు గురవుతు న్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేయడం, షోకాజ్ నోటీసులను జారీ చేయుట ద్వారా భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అలాగే గురువారం సాయంత్రం 4గం.లకు డిఈఓ. కృష్ణా, మచిలీపట్నం వారి కార్యాలయం ఎదుట యు.టి.ఎఫ్. కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరూ పాల్గొని సదరు ఉపాధ్యాయులకు తమ మద్దతు తెలియజేయలన్నారు.

కోడూరులో 'గడపగడపకూ మన ప్రభుత్వం'



కోడూరులో...



గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-కోడూరు : సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు కోరారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం కోడూరు గ్రామ పంచాయతీలోని మూడవ సచివాలయం పరిధిలోని ఇస్మాయిల్ బేగ్ పేట లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వద్దకు వెళుతూ ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెన్న షైనీ, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిశె మాధవరావు, ఉపసర్పంచ్ ఇంకొల్లు మురళీకృష్ణ ,ఎంపీటీసీ సభ్యులు మీసాల రాణి నాంచారమ్మ, బడే హేమ గంగాధర్‌రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పెంజెంద్ర గ్రామంలో బుధవారం జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జి రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ టీడీపీ నాయకులు బొప్పన శివ ప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.



అధ్యక్షులు వెంకయ్యను సన్మానిస్తున్న వాకర్లు, మహిళలు

కొత్తవారికి ప్రాధాన్యత

- పెద్ద ఆవుటపల్లి వైసిపి కన్వీనర్ మాదు సాంబశివరావు

ప్రజాశక్తి-గన్నవరం : వైసిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు గుడిసే బాలస్వామి, కన్వీనర్ వింత శంకర్ రెడ్డి ఏకపక్ష విధానాలతో పార్టీలో కొనసాగలేని దుస్థితి వచ్చిందని పెద్ద ఆవుటపల్లి వైసీపీ కన్వీనర్ మాదు సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం పెదవుడుపల్లి పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో శేషగిరిరావుపై వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. ఇస్లాం పేటలో పార్టీ నాయకులకు తెలియకుండా బోర్ ఏ విధంగా వేశారని సాంబశివరావు, మరి కొంతమంది నాయకులు నిలదీశారు. మండల పార్టీ నాయకులైన బాలస్వామి, శంకర్ రెడ్డిలు చెప్పడంతో వేసామని అధికారులు పేర్కొన్నారు. గ్రామ పార్టీ నాయకులను ఎందుకు పిలవలేదని మండిపడ్డారు. అనంతరం సాంబశివరావు విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నామని, ఇప్పుడున్న బాలస్వామి, శంకర్ రెడ్డిలు గ్రామంలో తమను పిలవకుండా అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీ వారిని అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటినుంచి పార్టీకి పనిచేస్తున్న నాయకులను పక్కనపెట్టి ఇప్పుడు పార్టీలోకి వచ్చిన వారికి ప్రాముఖ్యత ఇస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మాట్లాడుతున్న మాదు సాంబశివరావు

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఏప్రిల్ 7వ తేదీన 'వరల్డ్ హెల్త్ డే' సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ గన్నవరం శాఖల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ గన్నవరం అధ్యక్షులు మాధవి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఎన్‌టిఆర్ ట్రస్ట్ హైదరాబాద్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపం రోడ్డు లోని రిటైర్ ఉద్యోగుల అసోసియేషన్ భవనం లో జరుగుతుందని, రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజెన్లు, స్థానికులు ఉపయోగించుకోవాలని కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకయ్యకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన తిరివీధి వెంకయ్యను బుధవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి, కార్యదర్శి వీసం ప్రసాద్, రీజియన్ సెక్రటరీ కె ఎల్ ఎన్. బాబురావు, తల్లి వెల్ఫేర్ వృద్ధాశ్రమం నిర్వాహకులు రాచేటి రుతమ్మ, దళిత సంఘ నాయకులు దేవరపల్లి ఏసుబాబు, సదా లక్ష్మీ పాల్గొన్నారు. న్యాయవాద వత్తిలో తనకంటూ గుర్తింపు పొందిన వెంకయ్య బార్ అసోసియేషన్ అభివద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం లంకపల్లి పిఏసిఎస్‌లో సభ్యురాలుగా ఉన్న పెన్మెత్స పాప మృతి చెందడంతో ఆమె కుమారుడు శ్రీనుకు ఛైర్‌పర్సన్ గల్లా గిరీష్ మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు నగదును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పామర్తి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రోడు షో పాల్గొనే ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ బుధవారం పరిశీలించారు. స్థానిక నెహ్రూచౌక్‌లో కొనకళ్ళ, రావిలు మాట్లాడుతూ గుడివాడలో ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు చంద్రబాబునాయుడు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమంలో పాల్గొంటా రన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గోవాడ శివా, నాయకులు కొడాలి రామరాజు పాల్గొన్నారు.




ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలని నిరసన

ప్రజాశక్తి కోడూరు : కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారి వెంటనే పునర్నిర్మాణ పనులను ప్రభుత్వం చేపట్టకుంటే జనసేన పార్టీ తరపున ఉద్యమం చేపడతామని కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారిపై స్థానిక నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారం రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారని, గత ఐదు నెలల క్రితం ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అవనిగడ్డ బహిరంగ సభలో సభలో 35 కోట్లు కోడూరు రోడ్డుకి నిధులు మంజూరు చేస్తున్నట్లు చేసిన ప్రకటనలు వెంటనే నెరవేర్చుకుంటే జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగాలంక మండల జనసేన నాయకులు, బండ్రెడ్డి మల్లికార్జునరావు, విజయ్, రాష్ట్ర మత్స్య వికాస విభాగ కార్యదర్శి లంకే యుగంధర్ రావు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో 'శ్రీ భ్రమర వర్టెక్స్'కు శ్రీకారం

విజయవాడ : రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సమూలమైన మార్పులు చేసి, సరికొత్త ఆలోచనలతో గృహ నిర్మాణ రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో 'శ్రీ భ్రమర వర్టెక్స్' పేరుతో మెగా వెంచర్‌కు బుధవారం శ్రీకారం చుట్టారు. గడిచిన ఎనిమిదేళ్లలో ఆరు వేల కుటుంబాలకు సొంతింటిని అందజేసి, వినియోగదారుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న శ్రీ భ్రమర అత్యుత్తమ వెంచర్లతో, సకల సదుపాయాలతో, అన్ని రకాల సౌకర్యాలకు చేరువలో, నివాసయోగ్యమైన ప్రాంతాలను ఎంచుకొని, శ్రేష్టమైన మరియు విలాసవంతమైన గృహాలను అందించడం ఆనవాయితీగా కొనసాగిస్తుంది. 30 పైగా ప్రాజెక్టులతో కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో స్థిరాస్తి రంగంలో తమదైన ముద్ర వేసుకుని రాష్ట్రంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటిగా శ్రీ భ్రమర టౌన్ షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుగాంచింది. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ సదుపాయాలు అందించాలనే మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకుని వినుకొండలో 150 ఎకరాలు, మేదరమెట్లలో 150 ఎకరాలు, కనిగిరిలో 55 ఎకరాలతో అత్యద్భుతమైన వెంచర్లు పూర్తి చేసి నూరు శాతం కస్టమర్ల సంతృప్తిని సాధించింది. ఈ క్రమంలో పిడుగురాళ్ల పట్టణంలో 120 ఎకరాల్లో శ్రీ భ్రమర వర్టెక్స్ మెగా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. బుధవారం జరిగిన ఈ వేడుకలో అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, శ్రీ భ్రమర టౌన్ షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు, సంస్థ డైరెక్టర్ మారం చంద్రశేఖర్, డైరెక్టర్ ఎం.ఎస్ రాజు, డైరెక్టర్ శైలారెడ్డి కోట, డైరెక్టర్ యడ్లపల్లి మురళీకృష్ణ, డైరెక్టర్ రావెల గోపాలకృష్ణ, పరిటాల నరేష్, చెన్నంశెట్టి సతీష్ బాబు, కల్వకోట సాయి శంకర్, చల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన దృశ్యం

మానవ అక్రమ రవాణాపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మానవ అక్రమ రవాణా మరియు వాణిజ్యపరమైన లైంగిక దోపిడిపై అవగాహన కార్యక్రమం ఎమ్‌జెపి ఎపి సోషల్ వెల్ఫేర్ బిసి హస్టల్ కొండపల్లిలో బుధవారం జరిగింది.



ఈ కార్యక్రమం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంపై ప్రజ్వల రాష్ట్ర సమన్వయ కర్తలు వై చంద్రయ్య మరియు సహాయ సమన్వయ కర్తలు శ్రావ్య శృతి మరియు వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజ్వల సంస్థ ఈ అక్రమ రవాణాకు మరియు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 26 సంవత్సరాలుగా పద్మశ్రీ డాక్టర్ సునీతకృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత పోలీస్ జ్యూడిషియల్ డిపార్ట్‌మెంట్ కోలబ్రేషన్‌తో ఇప్పటివరకు రూ.26500 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో మేము మానవ అక్రమ రవాణా మరియు వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకి సంబంధించిన నిజమైన బాధితుల కథనాల డాక్యుమెంటరీలను ప్రదర్శించాము. ప్రస్తుతం పాఠశాల మరియు కళాశాల బాలికలు వినియోగదారుల ద్వారా అక్రమ రవాణా ప్రేమ సినిమా అవకాశాలు మోడలింగ్ వివాహం విద్యాపరమైన అవకాశాలు గల్ఫ్‌లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు మరియు నేటి యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురి అవుతున్నారు. వారిని గమనిస్తూ అప్రమత్తం చేయాలని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాలో స్కూల్ కాలేజీలలోని అమ్మాయిలు అబ్బాయిలకు మానవ అక్రమ రవాణా పైన అవగాహన కల్పించి సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు లైంగిక దోపిడికి గురి అవుతున్నారంటే దానికి కారణం అబ్బాయిలు పురుషులు కాబట్టి మహిళల పట్ల మంచి దృక్పథంతో నడుచుకోవాలని మహిళలను అందరిని మన అక్క లేదా తల్లిగా చూడాలని చెడు ఉద్దేశం చూడకూడదని అబ్బాయిలు పురుషులు అందరు స్త్రీల పట్ల మంచి దృక్కోణం తో చూస్తే మహిళ పట్ల ఎలాంటి దారుణాలు జరగవని తెలియజేశారు.

కరాటే క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి-తిరువూరు: అంతర్జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించిన విద్యా ర్థులను ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి బుధవా రం తిరువూరులోని తన కార్యాలయం లో అభినందించారు. ఈ నెల 29, 30 తేదీల్లో గోవలో 3వ ఆసియా అంతర్జా తీయ కరాటే



ఛాంపియన్‌షిప్ 2023 కరాటే పోటీలు జరిగాయి. స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ^ చెందిన స్రక్రుర్తియ అండర్ 12 సవంత్సరాల కట్టా విభాగంలో బంగారు పతకం, స్పారింగ్ విభాగంలో సిల్వర్ పతకం, కష్ణవేణి పాఠశాలకు చెందిన ఎస్.కె.షఫీ అండర్ 14 సవంత్సరాల కట్టా విభాగంలో బంగారు పథకం, స్పారింగ్ విభాగంలో బంగారు పతకం, సెయింట్ ఆన్ పాఠశాలకు చెందిన ఎస్.సుజియ అండర్ 12 సవంత్సరాల కట్టా విభాగంలో బంగారు పథకం, స్పారింగ్ విభాగంలో సిల్వర్ పతకం పసాధించారని కోచ్ బి.శివ తెలిపారు. తిరువూరుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావటం అభినందనీయమన్నారు.

తిరుమలగిరిని సందర్శించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామములో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు బుధవారం శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారుని చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో రాం కో సిమెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు. మరియు గురువారం జరగనున్న కల్యాణ మహోత్సవముకు ఎట్టి ఇబ్బందులు ఏర్పడకుండా నందిగామ డి ఎస్ పి నాగేశ్వర్ రెడ్డి, జగ్గయ్యపేట సి ఐ నాగ మురళి, చిల్లకల్లు ఎస్ ఐ దుర్గాప్రసాదులు కల్యాణ మండపం ప్రాంతమును, పరిసరాలను పరిశీలించి సూచనలు ఇచ్చిన్నట్లు ఆలయ సహాయకమిషనర్ రామవరప్రసాదరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యం తెలిపారు.



వివిధ గ్రంథాలయాల్లో జయంతి వేడుకలు


సత్యనారాయణపురంలో...

ప్రజాశక్తి-విజయవాడ, కంచికచర్ల

గవర్నరుపేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో బుధవారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ద్వితీయ శ్రేణి గ్రంథ పాలకురాలు జి.ఉమారాణి, రికార్డు అసిస్టెంట్ కె.రాంబాబు, గోపాలరావు, ఫణి బాబు, దుర్గాంబ పాల్గొన్నారు. అలాగే సత్యనారాయణపురంలోని చిత్త రంజన్ గ్రేడ్ –2 శాఖా గ్రంథాలయంలో బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయం అధికారి పి.సంపత్ కుమార్, రికార్డు అసిస్టెంట్ కె.కె. ప్రణీత పాల్గొన్నారు. కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి గ్రేడ్–2 గ్రంధాలయాధికారి ఎ.రామచంద్రుడు పూలమాల వేసి నివాళులర్పించారు. మొగులూరు బిడిసి నిర్వాహకుడు పేరయ్య పాల్గొన్నారు.


కంచికచర్లలో...


ఠాగూర్ గ్రంథాలయంలో...

ఆసరా చెక్కుల పంపిణీ



ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతిఒక్క పథకం ఆడపడుచుల జీవితాలలో పండుగ వాతావరణం తీసుకొస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కండ్రిక, రాజీవ్ నగర్లలో బుధవారం జరిగిన వైఎస్సార్ ఆసరా సంబరాలలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజా రెడ్డి, వైసీపీ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు, కోలాట నత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పీఓయూసీడీ శకుంతల, జోనల్ కమిషనర్ సృజన, సీడీఓ జగదీశ్వరి, పొదుపు సంఘాల మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి పాలనతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

• సత్యాగ్రహ దీక్షలో గాంధీ నాగరాజన్ • కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ సంఘీభావం

ప్రజాశక్తి-వన్‌టౌన్

ప్రస్తుతం బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం గాంధీనగర్‌లోని ధర్నా చౌక్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధీ నాగరాజన్ ఒక రోజు సత్యాగ్రహ నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భ:ంగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ బ్రతికితే దేశం కోసం, చస్తే దేశం కోసం అనే నినాదంతో తాను ఉద్యమబాట నడుస్తున్నానన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రధాని మోడీ రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వున్ననాడే మనరాష్ట్రం, భారతదేశం అభివద్ధిచెందుతాయని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు పాలకులు నిస్వార్ధంగా పనిచేయాలని కోరారు. ఇప్పుడు ప్రజలు మేల్కొనాలని, ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణని కాపాడుకోవాలని, మన భవిష్యత్తు తరాల కోసం అయినా అందరూ నడుం కట్టాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని తిరిగి ఇచ్చేవరకు తన నిరసన గళాన్ని వివిధ రూపాల్లో తెలియజేస్తానని, ఇప్పటికైనా ప్రధాని మోడీ తన తప్పు తెలుసుకుని సరిదిద్దుకోవాలన్నారు. కాగా ఈ సత్యాగ్రహ నిరాహారదీక్షకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, పిసిసి కార్య నిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, నాయకులు షేక్ గౌస్ మొహినుద్దీన్, సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, తదితర పార్టీల నాయకులు శిబిరానికి హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఎన్. శివరంజని, ట్రస్టు రాష్ట్ర అధ్యక్షురాలు బాపతి భారతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-తిరువూరు

ప్రస్తుత వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరువూరు సర్కిల్ సిఐ భీమరాజు తెలిపారు. తిరువూరు, విస్సన్నపేట, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాలకు చెందిన ప్రజలు ఎవరైనా సరే తీర్ధయా త్రలకు, బంధువులు ఇంటికి, శుభకా ర్యాలకు వెళితే ఇంట్లో ఉన్న విలువైన వస్తువు లు అన్నిటిని బ్యాంకులో భద్ర పరుచుకుకోవాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్ళవలసిన సందర్భం వస్తే కచ్చితంగా పోలీసులకు తెలియజేయాలన్నారు.

చావా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలో బుధవారం పలుచోట్ల వైసిపి మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ గ్రామాలతో పాటు స్థానికల విగ్రహాల సెంటర్ నందు ఈ వేడుకలు జరిగాయి. నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమాల అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రావ్ 115వ జయంతి వేడుకలను జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం నిర్వహించారు. గుడివాడ : స్థానిక శరత్ థియేటర్‌లోని వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, యేలేటి విలియంజ్యోషి, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మికుమారి, వైకాపా నాయకులు మట్టా జాన్ విక్టర్, మమిళ్ళ ఏలిషా, ఎం.రాజేష్, వెంపటి సైమన్, థామస్, కె.కిరణ్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు కంచర్ల



గుడివాడలో

సుధాకార్, దాసు శామ్‌కుమార్, రజనీకాంత్, నీరుడు సురేష్, ముళ్ళపూడి రమేష్ చౌదరి, పెద్ది వీరభద్రరావు నివాళులర్పించారు. పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఇన్‌చార్జి ఎం.ఇ ప్రవీణ్, మేనేజర్ శ్రీనివాస్ నివాళులర్పించారు. స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు తుమ్మలచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చోరగుడి కుటుంబరావు, జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటరమణ, ట్రెజరీ లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు గంటా రమేష్‌మనోహర్, చిలుకోటి రాజేంద్రప్రసాద్, ఎం.జనార్ధనరావు, జూలూరి చిరంజీవి, రఫీ, తిరుమలరావు నివాళులర్పించారు. **మోపిదేవి:** మండల పరిధిలోని పెదప్రోలులో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్ అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు బాసు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు లంకే యుగంధర్, మెరకనపల్లి నరేష్, కేతరాజు వల్లి, కలపాల ప్రసాద్, భోగిరెడ్డి సాంబశివరావు, కేతరాజు శ్రీనివాసరావు నివాళులర్పించారు. **గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు సంత రోడ్లోని శ్రీ సాయి విద్యా నీకేతన్ పాఠశాలలో ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ సందేశం ఇచ్చారు. **పెదపారుపూడి** : మండలంలోని పెదపారుపూడి, చిన్న పారుపూడి, జువ్వనపూడి, భూషణగుళ్ళ , వానపాముల, వెంట్రప్రగడ, పులపర్తిగూడెంలోని విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా సందేశం ఇచ్చారు. టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, కూచిపూడి సుబ్బయ్య, చెరుకూరి విజయ్ కుమార్, కలపాల కిషోర్ పాల్గొన్నారు. వైసిపి ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మండలంలోని భూషణగుళ్ళ, పెదపారుపూడి, వెంట్రప్రగడ గ్రామాల్లోని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ గోగం సురేష్, గోళ్ళ సోమేశ్వరరావు, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు. **అవనిగడ్డ :** వైసీపీ కార్యాలయం వద్ద చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నివాళులర్పించారు. కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, గుర్రం బసవయ్య, నలుకుర్తి పధ్వి రాజు, సైకం బాబురావు, గాజుల జై గోపాల్, కోడూరు సత్యనారాయణ, దిడ్ల కిరణ్, షేక్ నజీర్ భాష పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నివాళులర్పించారు. యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, కర్ర సుధాకర్ ఘంటసాల రాజమోహన్రావు, బర్మా శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, కూనప రెడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు. జనసేన ఆధ్వర్యంలో వార్డు సభ్యులు మునిపల్లి శ్రీలక్ష్మి నాదెండ్ల జేమ్స్ నివాళులర్పించారు. రాయపూడి వేణుగోపాలరావు, గుడివాక శేషుబాబు, బొప్పన భాను, కటికల వసంత్, కైతేపల్లి రాజేష్, గొప్పన పృధ్వీ, కమ్మిలి సాయి భార్గవ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తుంగల సుమతీదేవి నివాళులర్పించారు. ఇంచార్జ్ ఎంపీడీవో పి శైలజ కుమారి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జే.ప్రభుదాస్ నివాళులర్పించారు. డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గుప్తా సెంటర్లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ నివాళులర్పించారు. పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, మాజీ మార్కెయార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, కార్యదర్శి వెంకన్న, గుమ్మడి విద్య సాగర్, అబ్దుల్ అజీమ్, మహిళా అధ్యక్షురాలు లంకి శెట్టి నీరజ, వసంత, కార్యదర్శి భూపతి త్రిపుర, ఇంజినీర్ మురళి కష్ణ,బండారు నాని, కార్పొరేటర్ సుధాకర్, కార్పొరేటర్ అన్నం ఆనంద్, యువరాజు, చిన్నం శివ, లోగిశెట్టి వెంకటస్వామి, మురళి వెంకట దాస్, పీవీ ఫణి కుమార్, చిన్నం శేఖర్, లింగం విజయ్, ఫిరోజ్, వడ్లమూడి సుబ్బా రావు, చిన్ని, సతానంద కిశోర్, అంజిబాబు, గిరిపురం బాబు, మారుతీ పాల్గొన్నారు. ఎపి ఎస్ సి, వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మలకాపట్నంలోని విగ్రహానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల కృష్ణ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల శ్రీనివాస రావు , కాటూరి సురేష్ బాబు తదితరులు నివాళులర్పించారు. **మచిలీపట్నం అర్బన్ :** స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, పట్టాభి భవనంలో డిసిసి అధ్యక్షురాలు లాం తాంతియా కుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి లింగాల సుధాకరరావు, నగర అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్, చిలుకొట్టి ప్రసాద్ పాల్గొన్నారు. **ఉయ్యూరు :** 5 వ వార్డు కౌన్సిలర్ పరిమి సలోమి సంతోషి, పరిమి భాస్కర్ కుమార్ అధ్వర్యంలో నివాళులర్పించారు. పెనమలూరు మాజీ శాసన సభ్యులు బోడే. ప్రసాద్, వెలగపూడి. శంకరబాబు, అనుమోలు ప్రభాకర్, జంపాన. గురునాథరావు, జంపాన. పూర్ణచంద్రరావు, అబ్దుల్. ఖుద్దుస్ నివాళు లర్పించారు. ప్రధాన సెంటర్‌లో పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్ధసారధి, నగర పంచాయతీ చైర్మెన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) నివాళు లర్పించారు. ఎంపిపి చీలి కల్పన, రాజుపాటి రామచంద్రరావు, తెనాలి పద్మావతి, కోరాడ వెంకటలక్ష్మి, మద్దాల విద్యశ్రీ, ఎం.లక్ష్మి, దిరిసం జ్యోతిర్మయి, గెత్తం విజయ్ కుమార్, పినమాల నాగ కుమార్ పాల్గొన్నారు. **ఘంటసాల :** స్థానిక పెద్దగూడెంలో తహసీల్దార్ బి.రామానాయక్ నివాళు లర్పించారు. జై జీవన్ యూత్ ఆధ్వర్యంలో రిటైర్డ్ తహసీల్దార్ పాలా సోమేశ్వరరావు, ఎంపిటిసి దిరిశం వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు దిరిశం మహలక్ష్మణుడు, కొడాలి పోతురాజు, నందేటి శ్రీనివాసరావు, కొడాలి గంగాధరరావు, దిరిశం బాలకోటయ్య పాల్గొన్నారు. అన్నసమారాధనలో 300 మంది పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలం భట్లపెనుమర్రులో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, సర్పంచులు కైతేపల్లి అన్నామణి(పెడసనగల్లు), మట్టా ఇందిర(భట్లపెనుమర్రు) పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, మచిలీపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అయ్యంకి ఆనంద్, వీరంకి తులసీదాస్ పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పెదపారుపూడిలో విలేకర్ల సంఘం మండల అధ్యక్షుడు నత్తా భూషణ్ కుమార్, అరుంధతి బంధు సంక్షేమ సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావులు నివాళులర్పించారు. **పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం, మేడూరు, ముతరాసిపాలెంలో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ జగ్జీవన్‌రామ్ నూతన విగ్రహాలను ఆవిష్కరించారు.కృష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, పాతూరి చంద్రపాల్, గంజాల సీతారామయ్య కొడమంచిలి మహేష్, కంబపు రాంబాబు, మారపాక మహేశ్వరరావు, కుంపటి శ్రీనివాసరావు, యోబు సతీష్, ఏసుపాదం, కొల్లూరు బాబ్జి, ముల్లపూడి నాగార్జున, పెనుమత్స రమేష్, మన్నే కిషోర్, మన్నే సురేష్ తదితరులు పాల్గొన్నారు. కపిలేశ్వరపురం, పమిడిముక్కలలో టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా నివాళు లర్పించారు.



అవనిగడ్డలో



గన్నవరంలో



పెనమలూరులో



పమిడిముక్కలలో



మచిలీపట్నంలో



అవనిగడ్డలో



పెదపారుపూడిలో

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

దేశానికి, సమాజానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌భాష అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి మహోత్సవం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,



మచిలీపట్నంలో

జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, వైసిపి యువనాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తదితర అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులతో కలసి బుధవారం స్థానిక మలకపట్నంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్వో వివిధశాఖల అధికారులు సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గాంధీజీతో కలిసి జగ్జీవన్ రామ్ పాల్గొని జైలుశిక్ష అనుభవించారని గుర్తుచేశారు. తొలుత సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి సభకు స్వాగతం పలికి జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలు వివరించారు. ఈ సమావేశంలో ఎస్.సి కార్పొరేషన్ ఈడీ చంద్రలీలా, బిసి కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో ఆధునీకరణకు ప్రాధాన్యత : విసి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

వ్యవసాయ మంత్రిగా వ్యవసాయంలో ఆధునీకరణ చేపట్టడంలో,



మచిలీపట్నం రూరల్‌లో

హరిత విప్లవ విధానాలను సమర్ధవంతంగా ఆచరించుటలో ఆహార ధాన్యాల్లో భారత దేశం స్వయం సమృద్ధి సాధించటంలో బాబూ జగ్జీవన్‌రామ్ కృషిచేశారని కష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ కె.రామ్మోహనరావు అన్నారు. కృష్ణా యూనివర్సిటీలో బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారుతీ, బాబు రెడ్డి, రాంబాబు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పోరాట యోధుడు : వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ

అణగారిన వర్గాల పోరాటయోధుడు, విశిష్ట పార్లమెంటేరియన్ బాబూ జగ్జీవన్ రామ్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం గుడివాడ పట్టణంలోని వెనిగండ్ల రాము కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు, గుంటాకోడూరు గ్రామాల్లో జయంతి వేడుకలను నిర్వహించి జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. గుడివాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తులసి, గుత్తా చంటి, అరికెపూడి రామశాస్త్రులు, గుడివాడ జోన్స్, దయానంద్, అడుసుమిల్లి లక్ష్మణరావు, నిమ్మగడ్డ సత్యసాయి, ఏసుపాదం, తులసీరాణి, మోజెస్, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకష్ణ పాల్గొన్నారు

పెండింగ్‌పన్నుల వసూలులో వియంసి ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం రూ.177 కోట్ల డిమాండ్‌లో దాదాపు రూ. 142 కోట్లు వరకు వియంసి వసూలు చేపట్టినట్లు సమాచారం. అంతేకాకుండా ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీని మినహాయించాలని మున్సిపల్ పరిపాలన విభాగం తీసుకున్న నిర్ణయం పెద్ద ఎత్తున వర్క్అవుట్ అయిందని దీంతో భారీ మొత్తాన్ని వసూలు చేసిందని చర్చించుకుంటున్నారు. మార్చి మాసం ఆఖరి రోజుల్లో మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్ కార్యాలయాలు, పన్నుల వసూళ్ల కేంద్రాలు పన్ను చెల్లింపుదారులతో నిండిపోయాయి. ఆన్‌లైన్ పన్ను పోర్టల్ అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రజలు పన్ను సేకరణ కేంద్రాలలో భౌతికంగా చెల్లింపులు చేయడానికి ఇష్టపడ్డారు. వార్డు కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి వడ్డీ మాఫీ ప్రయోజనాన్ని వినియోగించుకునేలా ప్రజలను చైతన్యపరిచారు. ప్రజలు తమ పన్ను బకాయిలను సులభంగా క్లియర్ చేయడానికి కూడా వారు సహాయం చేశారు. ఈ నేపథ్యంలో వడ్డీ మాఫీ వల్ల విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు సుమారు రూ. 30 కోట్లు అదనంగా పన్నుల వసూలు చేపట్టినట్లు తెలిసింది. దీంతో పాటుగా గతేడాది కంటే పెద్ద మొత్తంలో నీటి చార్జీలను రాబట్టారు. మొత్తం డిమాండ్ రూ.64 కోట్ల వరకు ఉండగా 2022లో రూ. 28.33 కోట్లు రాబట్టిన వియంసి 2023లో రూ. 36 కోట్ల వరకు వసూలు చేపట్టింది. అంతేకాకుండా వేకంట్ ఫ్లాట్ల పన్నుల వసూల డిమాండ్ రూ. 200 కోట్ల వరకు ఉండగా రాబడి మెరుగుపడినట్లు అధికారులు చెబుతున్నారు. దాదాపు రూ.34.25 కోట్ల వరకు వసూలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

Suit Summons
IN THE COURT OF I ADDL JUNIOR CIVIL JUDGE:VIJAYAWADA
O.S 652/2020

Between
State Bank of India, K.K.Towers, RACPC, Vijayawada ...Plaintiff
AND
Maden Ratna Prasad Son of Mohan Rao G/A1 Rajeswari Residency, Brindavan Colony, Sindhu Bhavan Road, Labbipet, Vijayawada-10 ...Defendant

Defendant take suit summons suit filed against you by the bank for realization of the suit amount due of Rs.8,55,171=00 under the loan account No.36545847224 and the said suit stands posted to 11-04-2023 for your appearance. Appear before the Hon□ble Court on that day at 10-30A.M., personally or through an advocate. Else next step follows.

//By Order//
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.

గౌరవనీయులైన జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
ఓ.యస్.నెం. 94/20

గండికోట నాగరాజు ...వాది
మరియు
గండికోట నాగేశ్వరరావు
తాడిశెట్టి దుర్గారాణి ... ప్రతివాదులు

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీరు కోర్టులో హాజరు అగుటకు వాయిదా ది.17-04-2023 తేదీన వేసియున్నారు. సదరు వాయిదారోజున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ కోర్టుకు హాజరై ఆక్షేపణలు వున్నచో తెలియ జేసుకొనవలెను. లేనిచో మీరు పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయట మైనది.

వాయిదా: 17-04-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారంగా)
పజ్జూరి వెంకట సాంబశివరావు,
వాది తరపు న్యాయవాది,
డా॥ ఎల్.హెచ్.ఆర్.కాంప్లెక్స్,
మైలవరం, **మైలవరం.**
తేది:5-4-2023 సెల్ : **9949893633.**

IN THE COURT OF I ADDL.,JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.NO. 497 /2021

BETWEEN:-
CANARA BANK, NTR CIRCLE BRANCH VIJAYAWADA, REPTD. BY ITS CHIEF MANAGER .....PLAINTIFF
AND
MEDISETTY SWATHI ....DEFENDANTS
Defendant:- Medisetty Swathi D/o.Narasimha Rao, residing at D.No.3-79, Gowdapalem, Peda karaagraharam, Machili patnam, Krishna District.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 18-04-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 18-04-2023 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)
MD.HAYAD B.Com., B.L.,
ADVOCATE # 41-9-18, L.R.K. Towers,
SF-2, 2nd Floor, Ramalayam Street,
Naidupeta, Krishna lanka,
Vijayawada-13,

IN THE COURT OF I ADDL.,JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.NO. 625 / 2021

BETWEEN:-
CANARA BANK, NTR CIRCLE BRANCH VIJAYAWADA, REPTD. BY ITS CHIEF MANAGER ...PLAINTIFF
AND
MD. RAJIYA And Another...DEFENDANTS
1st Defendant:- Mohammad Rajiya W/o.Khureesh Khan, residing at D.No.52-4-87, A.L.C. Road, Near Maseed, Vijayanagar Colony, Vijayawada.
2nd Defendant:- Mohammad Zareena D/o.Khuresh Khan, residing at D.No.52-4-87, A.L.C. Road, Near Maseed, Vijayanagar Colony, Vijayawada.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 27-04-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 27-04-2023 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)
MD.HAYAD B.Com., B.L.,
ADVOCATE, # 41-9-18, L.R.K. Towers,
SF-2, 2nd Floor, Ramalayam Street,
Naidupeta, Krishna lanka,
Vijayawada-13,

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి దివ్య సముఖమునకు
ఐ.ఎ. 1193/2023 ఇన్ ఓ.యస్. 1086/2016

1) కొత్తపల్లి భానుమతిదేవి (డైడ్)
2) నాగిరెడ్డి మంగ వెంకట దుర్గ ఝాన్సీ లక్ష్మీ కమలనాయుడు అలియాస్ ఝాన్సీరాణి, భర్త : నాగిరెడ్డి వెంకట శివ సూర్యనారాయణ, ఫ్లాట్ నెం.304, లక్ష్మీనగర్, విజయవాడ-11....పిటీషనర్స్ / వాది
అండ్
1) అనుబోతు త్రిమూర్తులు, తండ్రి వెంకన్న, డోర్ నెం. 4-32-1427/5, జి.పి.హెచ్.బి. కాలనీ, ఆల్విన్ కాలనీ, హైదరాబాద్.
2) మెండూరి పెద్దిరాజు, తండ్రి : నర్సింహమూర్తి, డోర్ నెం. 4-32-1427/8, జి.పి.హెచ్.బి. కాలనీ, ఆల్విన్ కాలనీ, హైదరాబాద్.
3) కెల్లీ నరసింహారావు, తండ్రి సూర్య ప్రకాష్, డోర్ నెం.1-2-22/245, శ్రీరామ్‌నగర్, హెచ్.ఎం.టి. హిల్స్, కె.పి.హెచ్.బి. కాలనీ, హైదరాబాద్.
4) షేక్ రషీద్, తండ్రి మీరా సాహెబ్, రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

ఇందుమూలముగా పై ఉదహరించిన ప్రతివాదులు పై కేసులో హాజరు అగుట కొరకు ది. 12-04-2023 ఉదయం 10-30 గం.లకు వాయిదా వేసినారు. మీరు హాజరు కానియెడల మీకు పరోక్షముగా మీకు వాదనలు లేవని ఎంచి ఆర్డరు వేసెదరని తెలియజేయుచున్నాను.

వాయిదా: 12-04-2023
సమయం : ఉదయం 10-30 గం.లకు
(బై ఆర్డర్ ఆఫ్ దికోర్ట్)
కె.సత్యసాయికుమార్,
అడ్వకేట్, విజయవాడ.
సెల్ : **9849306635.**

IN THE COURT OF 1St ADDL.,JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.NO. 721 /2021

BETWEEN:- IDBI BANK LTD, GOVERNORPET BRANCH VIJAYAWADA ...PLAINTIFF
AND
SATHVIKA PACKAGING INDUSTRIES, VIJAYAWADA ....DEFENDANT
Defendant:- Sathvika Packing Industries Prop: Sandhya Rani Ketha W/o.Manjunatha, Flat No.34, Sruthi Sarvan N.X, Gayatri Nagar, Vijayawada-520 008, Krishna District.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 17-04-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 17-04-2023 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)
MD.HAYAD B.Com., B.L.,
ADVOCATE # 41-9-18, L.R.K. Towers,
SF-2, 2nd Floor, Ramalayam Street,
Naidupeta, Krishna lanka,
Vijayawada-13,

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 145/2021 in O.S. No. 90/2021

Between :
Penneru Viswanadham Rao
... పిటీషనర్/వాది
మరియు
1. Kanchanapalli Kummeswari@Kumari
2. Kanchanapalli Hanuman Prasad
3. Kanchanapalli Kutumba Durga Rao, S/o Poornachandra Rao, Hindu, aged 53 years, Private Employment, Near Ankammatalli Gudi, Bethavolu, Gudivada, Krishna District, Gudivada Jr.CJC.
4. Kanchanapalli Venkata Durga Prasanna, W/o Kutumba Durga Rao, Hindu, aged 46 years, House wife, Near Ankammatalli Gudi, Bethavolu, Gudivada, Krishna District, Gudivada Jr.CJC.
... రెస్పాండెంట్ / ప్రతివాది

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ నెంబర్ 3 మరియు 4 వార్లకు నోటీసు పేపరు ప్రకటన ద్వారా సర్వు చేయించుటకు శ్రీ కోర్టువారు పిటీషన్‌ను ది. 1-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన 3 మరియు 4 రెస్పాండెంట్లు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, వారి అడ్వకేటు ద్వారా గానీ పై కోర్టులో పై తేదీన హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ రెస్పాండెంట్ నెంబర్ 3 మరియు 4 వారల పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)
S.V. Panduranga Rao, B.Com., B.L.,
గుడివాడ **Advocate, Gudivada.**
ది.5-4-2023 **Ph : 08674 - 242789.**

IN THE COURT OF 1St ADDL.,JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.NO. 492 /2021

BETWEEN:- CANARA BANK, NTR CIRCLE BRANCH VIJAYAWADA, REPTD. BY ITS CHIEF MANAGER ...PLAINTIFF
AND
AYINAVOLU RADHA SAVITHRI ..DEFENDANT
Defendant:- Ayinavolu Radha Savithri W/o.Madhusudhana Rao, Residing at Door No.41-14-32, Krishnalanka, Vijayawada-520 013, Krishna District.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 18-04-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 18-04-2023 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)
MD.HAYAD B.Com., B.L.,
ADVOCATE # 41-9-18, L.R.K. Towers,
SF-2, 2nd Floor, Ramalayam Street,
Naidupeta, Krishna lanka,
Vijayawada-13,

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S. No. 90/2021

Between :
Penneru Viswanadham Rao ... వాది
మరియు
1. Kanchanapalli Kummeswari@Kumari
2. Kanchanapalli Hanuman Prasad
3. Kanchanapalli Kutumba Durga Rao, S/o Poornachandra Rao, Hindu, aged 53 years, Private Employment, Near Ankammatalli Gudi, Bethavolu, Gudivada, Krishna District, Gudivada Jr.CJC.
4. Kanchanapalli Venkata Durga Prasanna, W/o Kutumba Durga Rao, Hindu, aged 46 years, House wife, Near Ankammatalli Gudi, Bethavolu, Gudivada, Krishna District, Gudivada Jr.CJC. ... ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది నెంబర్ 3 మరియు 4 ప్రతివాదులకు దావా సమనులు పేపరు ప్రకటన ద్వారా సర్వు చేయించుటకు శ్రీ కోర్టువారు పై నెంబరు దావాను ది. 1-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన 3 మరియు 4 ప్రతివాదులు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, వారి అడ్వకేటు ద్వారా గానీ పై కోర్టులో పై తేదీన హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు దావా 3, 4 ప్రతివాదుల పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)
S.V. Panduranga Rao, B.Com., B.L.,
గుడివాడ **Advocate, Gudivada.**
ది.5-4-2023 **Ph : 08674 - 242789.**

దీర్ఘకాలం పెండింగ్‌లో పెన్షనర్ల సమస్యలు

ఉద్యోగ సంఘాల జెఎసి చైర్మన్ విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని, వారి సమస్యలన్నీ గత కొన్నేళ్లుగా అపరిష్కృతంగా ఉన్నాయని ఉద్యోగ సంఘాల జెఎసి చైర్మన్, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా పెన్షనర్స్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ వారికి సంబంధించిన పిఆర్‌సి, డిఎ బకాయిలు కేవలం నోటి మాటలకే పరిమితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, కోశాధికారి శర్మ, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రావు, జిల్లా అధ్యక్షుడు కె.దాలి నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. నారాయణరావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 3732 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Manager& Authorized Officer,
...Plaintiff
A n d
Sri.V.Srinivasa Reddy,
...Defendant

To
Sri.V.Srinivasa Reddy, S/o.Venkat Reddy, Aged Major, Occ: Agriculture, R/o.H.No.11-50, Telaprolu, Krishna District, A.P-521109.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.4,30,588-60ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 24-04-2023.

In case of your failure to attend before the Court on 24-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 1762 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff
A n d
Sri.N.Appala Swamy,
...Defendant

To
Sri.N.Appala Swamy, S/o.Appa Rao, Aged about 45 years, Occ:LIC Agent, R/o.32-40/1-127, Karmika Nagar, Machavaram, Near Anjaneyaswamy Temple, VIJAYAWADA, A.P-520004.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,37,200-50ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 27-04-2023.

In case of your failure to attend before the Court on 27-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2211 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff
A n d
Sri.B.Praveen,
...Defendant

To
Sri.B.Praveen, S/o.Krishna, Aged about 34 Years, Occ:Service, R/o.H.No.2-99, Chavalipadu, Mandavalli, Krishna, Vijayawada-521333.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,40,716-60ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 21-04-2023.

In case of your failure to attend before the Court on 21-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 3740 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Manager&Authorized Officer,
...Plaintiff
A n d
Sri.N.Suman,
...Defendant

To
Sri.N.Suman, S/o.N.Venkesh, Aged about 38 Years, Occ: Employee, R/o.H.No.8-18, Abbas Foundry Street, Sarakottu Center, Gollapudi, Vijayawada, A.P-521225.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,79,095-16ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 24-04-2023.

In case of your failure to attend before the Court on 24-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

వరి కుప్పలకు జియో ట్యాగింగ్

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలో వరికుప్పలు కలిగిన రైతులందరూ ఏప్రిల్ ఆరో తారీకు మధ్యాహ్నం లోపు జియో టాకింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి కే మురళీకృష్ణ కోరారు. ఖరీఫ్-2022 పంటకాలంలో వరి పంట వేసిన రైతులు కొంతమంది వివిధ కారణాల చేత ఇంకా వరి కుప్పలు నూర్పిడి చేయకుండా మిగిలిపోయాయి. ప్రభుత్వం ధాన్యం సేకరణ గత నెల 31వ తేదీ నాటితో నిలిపేయటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలియ వచ్చిందని, ఆ రైతుల నుండి కూడా ధాన్యం సేకరణ కొరకు జిల్లా అధికారులకు అంచనాలు పంపించగా, మిగిలి పోయిన రైతులు గురువారం మధ్యాహ్నం లోపు సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రంలోని టెక్నికల్ అసిస్టెంట్ ను సంప్రదించి వరికుప్పలను జియో ట్యాగింగ్ చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం జియో ట్యాగింగ్ చేయించుకున్న రైతుల నుండి ధాన్యం సేకరణ కోసం పై అధికారుల నుంచి అంచనాలు ప్రకారం అదనపు పరిమాణం కొరకు విజ్ఞప్తి చేస్తారన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ ఆధ్వర్యంలో వనజామస్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, తహశీల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ ప్రారంభించారు. వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు రెడ్ క్రాస్ సొసైటీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమని తెలిపారు. ప్రారంభ సందర్భంగా పాఠశాలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ చైర్మన్ వంగర శేషగిరిరావు సభ్యులు అల్లంశెట్టి వెంకటేశ్వరరావు ఉగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు అవనిగడ్డ లేబర్ ఆఫీసర్ గాజుల విజయసారథి తుంగల వెంకటగిరి గరికపాటి హరిప్రసాద్ కోడూరు

7 నుంచి 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి 'మా నమ్మకం నువ్వే జగన్ అన్న' కార్యక్రమం నిర్వహించనున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతున్న రమేష్‌బాబు

మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, గృహ సారథులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబాలకు ఏ మేరకు మేలు జరిగిందనే విషయాన్ని కూడా వారి ద్వారానే చెప్పించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అంగీకరిస్తే వారి ఇంటి మీద 'మా నమ్మకం నువ్వే జగనన్న' స్టిక్కర్లను కూడా అంటించనున్నట్లు తెలిపారు వారి ఫోన్లకు కూడా స్టిక్కర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను కూడా వారే అందుతున్నది లేనిది తెలిపే విధంగా ఒక ప్రశ్న పత్రాన్ని కూడా అందజేసి వారి ద్వారా సమాధానాలు సేకరించడంతోపాటు ప్రభుత్వ పని విధానంపై మరోసారి వారి తీర్పును కూడా కోరనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నట్లు ఎమ్మెల్యే రమేష్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి గ్రూపు విభేదాలుగానీ, అసంతృప్తిగానీ లేదని స్పష్టం చేశారు. తనకు సీటు రాదనే ప్రచారాన్ని కొందరు చేస్తున్నారనీ, అలాంటి అవాస్తవ ప్రచారాలను నమ్మొద్దని ప్రజలను కోరారు. ఖచ్చితంగా సీటు నాకే వస్తుందనీ, మళ్లీ గెలిచేది కూడా తానేనని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన పొత్తులో ఈ సీటు జనసేనకు వస్తుందనే ఊహాగానాలు ఉన్నాయన్నారు. బుద్ధ ప్రసాద్ భవిష్యత్తు ఏమిటో టిడిపి నాయకులు ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దిడ్ల కిరణ్, కో ఆప్షన్స్ సభ్యులు షేక్ నజీర్ భాష, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి

మహిళా అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. పెదపారుపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వైఎస్సార్ ఆసరా మూడో విడతగా రూ. 6.90 కోట్ల నమూనా చెక్కును డ్వాక్రా మహిళలకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ పేదల సంతోషంగా ఉండటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన అందిస్తున్నారన్నారు. పేదల సంక్షేమ ప్రధాన ధ్యేయంగా నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతే గేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కుల, మత ప్రాంతాలు, పార్టీల బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలెఓ ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీలు పి.రజిని, వెలగల పద్మ, జాజుల నాగరాజు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలకు ఉపాధ్యాయులు ఫోన్లు తేవొద్దు

డిఇఒ తాహెర సుల్తానా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పదో తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు హాజరయ్యే



ఉపాధ్యాయులంతా విద్యాశాఖ సూచించిన జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని జిల్లా విద్య శాఖాధికారి తాహెర సుల్తానాకోరారు. పరీక్ష కేంద్రాలన్నీ నో మొబైల్ జోన్ గా ప్రకటించామనీ పేర్కొన్నారు. పరీక్ష విధుల్లో పాల్గొనే సిబ్బంది అంతా తమ మొబైల్ ఫోన్ ఇంట్లోనే ఉంచి రావాలన్నారు. పోలీస్ పికెటింగ్ వద్ద మొబైల్ అప్పగించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోని విద్యార్థులు, విధుల్లో ఉన్న సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రానిక్స్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకూడదన్నారు. ఒకసారి పరీక్ష కేంద్రంలోకి వచ్చిన సిబ్బంది, ముగిసేవరకు ఎలాంటి పరిస్థితుల్లోనూ బయటకి రాకూడదన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న సభా ప్రాంగణంగా నామకరణం

ప్రజాశక్తి-ఉయ్యూరు

బహుజన వర్గాలు ఆత్మగౌరవంతో జీవించాలని ఉన్నత స్థాయి ఎదగాలని ,తన జీవితకాలం కషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో ఆ మహనీయుని ఆశయ సాధనకు ఆ వర్గాల యువత ముందుకు రావాలని ఎపి బీసీ సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు శౌంఠి నాగరాజు అన్నారు. ఉయ్యూరు బైపాస్ రోడ్డు అయ్యప్ప గుడి సమీపంలోని గ్రీన్ ల్యాండ్ రిసార్ట్స్‌లో ఈనెల 14న నిర్వహించ తలపెట్టిన బహుజన సాహిత్య అకాడమీ మూడో రాష్ట్రస్థాయి సమావేశాల ఏర్పాట్లకు బిఎస్ఎ స్థానిక ప్రతినిధులు బుధవారం



శ్రీకారం చుట్టారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ నేతృత్వంలో సంస్థ ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం భారీగా జరగనుంది. ఈ నేపథ్యంలో నిర్వహించనున్న సభా వేదికకు స్వాతంత్ర సమరయోధులు, బడుగు వర్గాల ఉద్యమ నేత సర్దార్ గౌతు లచ్చన్న సభా ప్రాంగణంగా నామకరణం చేశారు. బీసీ సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు శౌంఠి నాగరాజు సర్దార్ గౌతులచ్చన్న సభా ప్రాంగణంగా తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. కీర్తిశేషులు గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాజు, గట్టు శివ, మైనార్టీ నాయకులు ఖలీల్ రెహమాన్, బిఎస్ఎ ప్రతినిధులు కాటూరి సురేష్,కె.గౌతమి, కోలా దుర్గా భవాని, నారగాని రజని తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సస్పెన్షన్లను ఉపసంహరించుకోవాలి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - గుడివాడ

విద్యాశాఖ అధికారులు అక్రమ సస్పెన్షన్లు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పాఠశాలల



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సందర్శన సందర్భంగా చిన్న లోపాలను సాకుగా చూపి పామర్రు మండలం జమిగొల్వేపల్లి ప్రధాన ఉపాధ్యాయులు, ఇంగ్లీష్ టీచర్, ఘంటసాల మండలం శ్రీకాకుళం పాఠశాల గణిత ఉపాధ్యాయినిలకు ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డర్స్ ఉపసంహరించుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు అధికారులు పాల్పడి నట్లైతే ఉద్యమాన్ని మరింత తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. అధికారుల వైఖరికి నిరసనగా గురువారం ఉదయం జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ నల్ల బాడ్జీలు ధరించాలని, సాయంత్రం 4 గం.లకు మచిలీపట్నం డీఈఓ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కనకరావు, లెనిన్ బాబు, జిల్లా గౌరవాధ్యక్షుడు నీలం ప్రభాకర్ , జిల్లా కార్యదర్శులు టి సీతారామయ్య, ఎం రవీంద్రబాబు, పామర్రు యుటిఎఫ్ మండల అధ్యక్ష , కార్యదర్శులు అంకా రవి, పి రవి, బ్రహ్మయ్యతదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కంభంపాటి రామ్మూర్తికి సన్మానం

ప్రజాశక్తి - మొవ్వ

నాట్యాచార్యుల ఇలవేల్పైన శ్రీ గంగ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం సాయంత్రం ఏపీఆర్జేసీ విశ్రాంత ప్రధాన ఆచార్యులు (విజయవాడ) డాక్టర్ కంభంపాటి రామ్మూర్తి చైత్రమాస పూర్ణిమ విశిష్టత పై ప్రసంగించారు. రామ్మూర్తి దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు కావూరి భానుమూర్తి, పసుమర్తి నారాయణమూర్తి, డాక్టర్ల ఏలేశ్వరపు హనుమంతరావు, డాక్టర్ వేదాంతం రాధేశ్యాం నూతన వస్త్రాలు, శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.

ఫారెస్ట్, అసైన్డ్ భూముల్లో అక్రమ తవ్వకాలను ఆపాలి : ఉమా

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: ఫారెస్ట్ భూములు, పేద రైతుల వద్ద అసైన్డ్ భూములను బెదిరించి లాక్కుని వైసీపీ నేతలు అక్రమ తవ్వకాలు చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారుల్లో స్పందన లేదని, ఫోన్లు ఎత్తడంలేదని అన్నారు. విజయవాడ రూరల్‌లోని కొత్తూరు తాడేపల్లిలో అక్రమ తవ్వకాల ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. బుడమేరు వంతెన కోసం పోసిన మట్టి, పోలవరం కాలవ రక్షణ కట్టగా ఉన్న మట్టిని దోచేశారన్నారు. వెలగలేరు, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, షాబాద్, నైనవరం, సూరంపల్లి, నున్న, పాతపాడు కండ్రిక గ్రామాల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి బంధువర్గం కడప జిల్లా అనుచరులు, ఇరిగేషన్ మంత్రి రాంబాబు అనుచరులు, చిత్తూరు జిల్లా మంత్రి అనుచరులు, ఎమ్మెల్యే బంధువులు వాళ్ల అనుచరులు ఎమ్మెల్సీ అనుచరులు పక్క జిల్లా ఎంపీ అనుచరులు పందికొక్కుల్లా దోచుకుతింటున్నారని ఆరోపించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా దీనిని విచారణ చేస్తుందని, రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఎన్ని వందల పెనాల్టీలు పడతాయో మొత్తం ఖజానాకు రావాలని, ఎవరైతే దోపిడీ కార్యక్రమాలకు భాగస్వాములయ్యారో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి, ఎంపీ వారి అనుచరులు ఎవరైనా కానీ అందరూ శిక్షార్హులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దొంతాగాని వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు రంగినేని నరేంద్రబాబు, బొర్రా పున్నారావు, కొత్తపల్లి పూర్ణచంద్రరావు, ఉప్పలపాటి వెంకట్రావు, చింతా సుధాకర్, సింహాద్రి రామోజీ, తదితరులు పాల్గొన్నారు.


తవ్వకాలు జరిగిన ప్రాంతాలను పరిశీలిస్తున్న ఉమా

వేలాది మందికి అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామ స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం 2,500 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్ళా విజయ్ కుమార్, కామందుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: మా నమ్మకం నువ్వే జగన్ అన్న కార్యక్రమ పోస్టర్ ను స్థానిక భవానిపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ నెల ఏడో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం చేసే సంక్షేమాన్ని తెలియచేస్తున్నామన్నారు. గహ సారథులు, సచివాలయం కన్వీనర్లు ఇంటి ఇంటికి వెళ్లబోతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు అంతా మా భవిష్యత్ జగన్ మోహన్ రెడ్డి అని అనుకుంటున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు పాలనకి ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు గల తేడాను ప్రజలకు తెలియచేయబోతున్నామని వెలంపల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసీపీ నాయకులు రాయన నరేంద్ర, మైలవరపు దుర్గారావు, వెన్నం రజినీ,బుద్దా రాంబాబు, కూరకుల నాగ,కేసరి చిన్నోడు, చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాధ రవి, లాజర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఇంటి వద్దకే ఫీనో బ్యాంకింగ్ సేవలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గంటలకొద్దీ బ్యాంకులో లైన్లో నిల్చోవలసిన పనిలేదనీ, అసలు బ్యాంకు కే వెళ్ళనవసరం లేకుండా గడప వద్దకే ఫినో బ్యాంక్ సేవలు లభిస్తున్నాయని బ్యాంక్ దక్షిణ మండల ఇంఛార్జి హిమన్షు మిశ్రా అన్నారు. అశోక్ నగర్ లోని బ్యాంక్ జోనల్ కార్యాలయం నందు బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు చిన్న ఫోన్ చేస్తే చాలు మీ వద్దకు స్థానికంగా ఉండే ఏజెంట్ మీదగ్గరకు వస్తారని బ్యాంకు విత్ డ్రానుండి డిపాజిట్, పోదుపుతో సహ ఐదు నిమిషాల్లో చేయవచ్చునని తెలిపారు. ఫినో బ్యాంక్ బ్రాంచ్ జోనల్ హెడ్ ఇనాయతుల్లా మాట్లాడుతూ ఎటిఎం సేవలు, పొదుపు ఖాతాలు, సంక్షేమ చెల్లింపులు, రైతు బంధు, వితంతువు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, మొబైల్ రిచార్జ్,కరెంట్ బిల్లుల,ఇంటిపన్నులు మొదలనవి ఇంటివద్దే సేవలు లభిస్తాయని అన్నారు. కేవలం ఆధార్ ద్వారానే అకౌంట్ ఐదు నిమిషాల్లో ప్రారంభించ వచ్చని తెలిపారు. స్పాట్ లోనే ఏటిమ్ కార్డుపోంద వచ్చునని తెలిపారు.ఐదు వరకు ఉచిత విత్ డ్రావేల్స్,రెండు లక్షల ప్రమాధ భీమా సౌకర్యం సంవత్సరానికి 450 రూపాయలతోనే ఈ సేవలు అన్ని లభిస్తాయన్నారు.



'సెంటినీ'లో సిఆర్‌టి-డి ద్వారా గుండె చికిత్స



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

నగరంలోని సెంటినీ హాస్పటల్‌లో సిఆర్‌టి-డి ఆధునాతన ప్రక్రియ ద్వారా గుండె శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ కాగిత కృష్ణ చంద్ తెలిపారు. రింగురోడ్డు వద్దగల సెంటినీ హాస్పటల్స్ నందు బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె పనిచేయని కారణంగా 62 సంవత్సరాల మహిళ తమ హాస్పటల్‌కు వచ్చినట్లు తెలిపారు. వెంటనే ఆమెకు వైద్య పరీక్షలను నిర్వహించి చూడగా గుండె 20 నుండి 25 శాతం మాత్రమే స్పందిస్తుందన్నారు. ఎడమ వైపు బండిల్ బ్లాక్ అని గమనించి తక్షణమే మందులతో హార్ట్ ఫెయిల్‌ను అరికడుతూ సిఆర్‌టి-డి అనే ఆధునాతన ప్రక్రియతో శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు తెలిపారు. ఈశస్త్ర చికిత్స ద్వారా చాలా నైపుణ్యంతో అమర్చి దాదాపు ఆగిపోయే గుండెను మరల సక్రమంగా పనిచేయించి క్రమం తప్పిన గుండె వేగాని సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు తెలిపారు. గుండెకు వచ్చే మొండి జబ్బులను నయం చేసే అధునాతన ప్రక్రియ లైన అల్ట్రా సైండ్ ఐవియుఎస్ గైడెడ్ పిటిసిఎ, పూర్తిగా గట్టిపడిన కరోనరీ ఆర్టరీకి రోటాబ్లేషన్ పద్ధతి, కాంప్లెక్స్ పిటిసిఎ, పర్మనెంట్ పేస్ మేకర్, ఐసిడి డిఫిబ్రిలేటర్‌లు నూరుశాతం సక్సెస్‌తో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. క్లిష్టమైన గుండె వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు , ఇతర రాష్ట్రాలకు వెళ్లనవసరం లేదని సెంటినీ హస్పాటల్‌లో అధునాతన వైద్య పరికరాలతో అత్యుత్తమ వైద్యం అందిస్తున్నామని తెలిపారు.



షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి

సిఎం జగన్ సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా గ్రామస్థాయిలో ఆర్బికే లను ఏర్పాటు చేసి విత్తనం నుండి విక్రయం దాకా సకల సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ చెంబేటి వేంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గదెల రామరావు, సొసైటీ అధ్యక్షులు కంచేటి రామారావు, కనక చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి కార్పొరేటర్‌పై దాడికి నిరసన

ప్రజాశక్తి-గంపలగూడెం: తెనాలి కార్పొరేటర్ డేస్ గంగాధర్ పై జరిగిన దాడికి నిరసనగా గంపలగూడెంలో గురువారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ల చిన్న సత్యంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిరసన తెలుపుతూ, నల్ల బ్యాడ్జీలు ధరించారు. వెంటనే దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మైలవరపు రామాంజనేయులు, గంపలగూడెం మండల కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు చారిగొండ్ల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



50వ డివిజన్లో పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో ఓ వికలాంగునికి పెన్షన్‌ను బుధవారం కార్పొరేటర్ బోయి సత్యబాబు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెన్షన్లు రద్దు చేసిన వారికి బకాయిలతో సహా చెల్లించాలన్నారు. ఒక నెల పెన్షన్ తీసుకోని వారికి రెండో నెలల్లో కలిపి ఇవ్వాలని కోరారు. 30 రోజుల్లో కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, ఆధార్‌లో వయస్సులు తప్పులు పడిన వారికి డాక్టర్ వయసు నిర్ధారణ ధ్రువీకరణ అనుమతించాలన్నారు. ఒంటరి మహిళ ఫించన్లు వయోపరిమితి 35 సంవత్సరాలకి మార్పు చేయాలని, తప్పుడు కారణాలతో ఆపేసిన పింఛన్లు అన్నిటినీ పునరుద్ధరణ చేయాలని సత్యబాబు డిమాండ్ చేశారు. ఒక రేషన్ కార్డులో ఇద్దరు ఉన్నా అర్హులకు పింఛన్లు ఇవ్వాలన్నారు. వికలాంగుల సదరు సర్టిఫికెట్లు రెగ్యులర్‌గా మంజూరు చేయాలని, పెన్షన్ల మంజూరు, పంపిణీలో రాజకీయ నాయకులు జోక్యం ఆపాలన్నారు. వద్ధులు, వితంతువులు, వికలాంగులకు 35 కిలోల రేషన్‌తో కూడిన కార్డులు ఇవ్వాలన్నారు. వీరికి ప్రభుత్వం ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వయస్సు సంబంధం లేకుండా పెన్షన్ దారులకు భీమా సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



యాగశాల నిర్మాణానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-భవానీపురం

శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం వద్ద జరగనున్న సహస్రచండీ యాగానికి బుధవారం యాగశాల నిర్మాణం కోసం గణపతి పూజ, భూమి పూజ (పౌర్ణమి రోజున) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఏడిసిపి (క్రైమ్) వెంకటరత్నం, నగర డిప్యూటీ మేయర్ అవుతు శైలజా రెడ్డి, 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్న కుమారి పాల్గొని పూజలు నిర్వహించారు. తొలుత వీరికి శక్తి పీఠాధిపతి శ్రీ కరుమారి దాసు బందం ఆలయ మర్యాదలతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం యాగం ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న కళావేదిక, 72 అడుగుల మహా చండీ మట్టివిగ్రహం ప్రత్యేకతను నిర్వాహకులు వివరించారు.

ఘనంగా వెండి రథోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గగుడిలో జరుగుచున్న చైత్రమాస బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం వైదిక సిబ్బంది మరియు ఆలయ అర్చకులచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధాన్యకొట్నోత్సవం, వసంతోత్సవం నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా దుర్గాఘాట్ చేరుకొని వేదమంత్రోచ్ఛరణల నడుమ పవిత్ర కష్ణా నదీ తీరం నందు అవభత స్నానం శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మరియు ఇతర అర్చక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మూకబలి, ధ్వజావరోహణం నిర్వహించారు. అనంతరం శ్రీ గంగా దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు వెండి రథోత్సవం ఊరేగింపు వైభవోపేతంగా నిర్వహించారు.


వసంతోత్సవంలో ఆలయ ఇఓ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-గంపలగూడెం

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నట్లు గంపలగూడెం మండలం పశు వైద్యాధికారి సాయికష్ణ తెలిపారు. గురువారంనాడు వినగడప గ్రామంలో గురువారం నాడు నిర్వహించినట్లు వివరించారు. గేదలు ఆవులకు నాలుగు నెలలు దాటిన ప్రతిదానికి ఈ టీకా అవసరమని వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.